క్లుప్తంగా

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



మహమ్మదాబాద్: అండర్–14 విభాగంలో ఫుట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడంతో వారిని ఉపాధ్యాయులు అభినందించారు. మండలంలోని గాధిర్యాల్ చెందిన కొండమొల్ల వెంకటేష్, గుండాల అభి పరిగి గురుకుల పాఠశాలలో చదువుతున్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఫుట్‌బాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. గురువారం సరూర్ నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న వీరికి ఎలాంటి కోచ్ లేకుండా రాష్ట్రస్థాయిలో రాణించడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఉపాధ్యాయులు, పీడీ భాస్కర్‌రెడ్డి అభినందించారు.

అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాదం



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని అయ్యప్పకొండలో గల అయ్యప్ప ఆలయంలో గురువారం అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప సమాజం సభ్యులు భగవంతురావు, ముత్యం స్వామి, పంబరాజు, చంద్రశేఖర్ యాదవ్, ప్రేంసాయికుమార్, ప్రభాకర్‌రెడ్డి, ఆనంద్, ప్రమోద్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

నవాబుపేట: ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని గురువారం మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు విలువ తెలియజేస్తు వారికి పలు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో నాగభూషణం, నర్సింహులు, వెంకటేశ్వరప్ప, పండారినాథ్ ఉన్నారు.

అభివృద్ధికి మద్దతివ్వండి



రవీంద్రనగర్‌లో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగాలంటే తమకు ఓటు వేయాలని ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని 44, 45వ వార్డుల పరిధిలోని రవీంద్రనగర్, పాతతోట తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓ హోటల్ వద్ద వేడి వేడి వడలు వేశారు. పట్టణంలో ఓ ల్యాండ్రీ షాపులో దుస్తులను ఇస్త్రీ, మరోచోట టైలరింగ్ షాపులో ప్యాంటును కొలతల ప్రకారం కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ భవిష్యత్ కోసం తమకు మరోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 'కేసీఆర్ భరోసా'ను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో శాంతన్నయాదవ్, వేదవ్రత్, మంగి మాధవిలత, రామలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఎమ్మార్పీఎస్ (ఆర్ఆర్) అధ్యక్షుడు రాయికంటి రాందాస్, పలువురు నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారితో కలిసి డప్పు వాయించారు.

అభివృద్ధికే మా మద్దతు

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్న నాయకుడు శ్రీనివాస్‌గౌడ్‌కే మా మద్దతు ఇస్తున్నట్లు రెడ్డి సంఘం నాయకులు ధనుంజయరెడ్డి, చంద్రారెడ్డి, నారాయణరెడ్డి ప్రకటించారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కులమతాలకు అతీతంగా మంచి చేసే నాయకుడెవరైనా వారి వెంటే రెడ్లు ఉంటారని, వారికి బాసటగా నిలుస్తారని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం కోసం నిరంతరం పాటుపడుతున్న నాయకుడికి తామంతా అండగా ఉంటామన్నారు. అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించుకునేందుకు విలువైన స్థలాలు, నిధులు కేటాయించిన మంత్రి రెడ్డి సంఘం కోసం కూడా ఎంతో విలువైన స్థలాలను అందించారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ 9 మంది రెడ్లకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చిందని, రెడ్లకు టిక్కెట్లు కేటాయించిన వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా మద్దతునివ్వడం వల్లే అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. అలాంటప్పుడు మహబూబ్ నగర్‌లో బీసీ అభ్యర్థికి మరోసారి ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినందున రెడ్లంతా అండగా ఉండి గెలిపించుకునే బాధ్యత తమపై ఉందన్నారు. లక్ష ఓట్ల మెజార్టీతో ఆయనను గెలిపించుకుంటామని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్‌రెడ్డి, కౌన్సిలర్ అనంతరెడ్డి, విఠల్‌రెడ్డి, సుదీప్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాఘవరెడ్డి, రవీందర్‌రెడ్డి, యాదేష్‌రెడ్డి, నవకాంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హన్వాడలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

బీఆర్ఎస్‌లో చేరికలు

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి, మునిక్షం చెందిన బీజేపీ నాయకులకు మంత్రి కండువా కప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, ఎంపీపీ బాల్‌రాజు, జెడ్పీటీసీ విజయనిర్మల, కరుణాకర్‌గౌడ్, బాలయ్య, లక్ష్మయ్య, రమణారెడ్డి, అన్వర్, మన్నన్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డితో చెరువులు నింపుతాం

హన్వాడ: అభివృద్ధికి మారుపేరైనా బీఆర్ఎస్‌కు మరో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆయన మండలంలోని తిరుమలగిరి, ఇబ్రహీంబాద్, పుల్లోనిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి మాట్లాడారు. పదేళ్లుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలన్నారు. గత పాలకులు చేసినా, పదేళ్లలో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలన్నారు. ఎన్నికల సమయంలో వచ్చిన ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మవద్దని, ఎన్నికల అనంతరం వారు నాట్ కవరేజ్ ఏరియాలోకి వెళ్లిపోతారని విమర్శించారు. ఐదేళ్ల కాలంలో మండలంలోని అన్ని చెరువులను పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథ కం ద్వారా నీటిని నింపి ఎండాకాలంలోనూ చెరువుల అలుగులు పారిస్తామని భరోసా ఇచ్చారు.



ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి డప్పు వాయిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్‌లో ప్రచారానికి హాజరైన స్థానికులు

బీఆర్ఎస్ పాలన అవినీతిమయం



మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి భగవంత్ కూబా, పక్కన అభ్యర్థి మిథున్‌రెడ్డి

కేంద్ర సహాయ మంత్రి భగవంత్ కూబా విమర్శ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: రాష్ట్రంలోని బీఆర్ఎస్ పదేళ్ల పాలన అంతా అవినీతిమయమేనని కేంద్ర రసాయన, ఎరువులు, సంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ సహాయ మంత్రి భగవంత్ కూబా ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని న్యూబాలాజీ నగర్, బాలాజీనగర్, పోచమ్మకాలనీ, పాతపాలమూరు, శివశక్తినగర్, మేకలబండ ప్రాంతాల్లో బీజేపీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలనను సాగనంపాలని కోరారు. ప్రతి పనిలోనూ కమీషన్లు దండుకుంటున్న బీఆర్ఎస్ నేతలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇక్కడి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వివిధ అభివృద్ధి పనుల పేరిట ఎలా దోచుకోవాలనే ధ్యాస తప్పా వేరే చేసిందేమీ లేదని ఆరోపించారు. ఈ విషయంలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ఇక దేశంలో కాంగ్రెస్ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. యూపీఏ హయాంలో ఎన్నో కుంభకోణాలు వెలుగు చూశాయని విమర్శించారు. ఈ రెండు పార్టీల సిద్ధాంతాలు ఒకటేనని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా పేదలను దృష్టిలో ఉంచుకుని ప్రతినెలా రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తున్నామన్నారు. బీజేపీ ధ్యేయం 'సబ్‌కా సాత్.. సబ్‌కా వికాస్' అని వివరించారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నుంచి పార్టీ తరపున పోటీ చేస్తున్న ఏపీ.మిథున్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం పార్టీ అభ్యర్థి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల అవినీతి, అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. పాలమూరు అభివృద్ధి డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, కౌన్సిలర్లు ఎ.అంజయ్య, రామాంజనేయులు, పాండురంగారెడ్డి, సుధీర్ పాల్గొన్నారు.



బాలాజీనగర్‌లో ఏపీ మిథున్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

బీజేపీతోనే ఉచిత విద్య, వైద్యం

హన్వాడ: బీజేపీని గెలిపిస్తే ప్రతి ఒక్కరికి ఉచిత విద్య, వైద్యాన్ని అందిస్తామని బీజేపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని బుద్దారం, గుడ్డిమల్కాపూర్, రాంనాయక్‌తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ఉచిత విద్య, వైద్యాన్ని అందిస్తామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన మద్దతుగా కేంద్ర మంత్రి భగవంత్ కూబా ఎన్నికల ప్రచారం చేశారు.

మరింత అభివృద్ధికి అవకాశం ఇవ్వండి

దేవరకద్ర: నియోజకవర్గం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మరింత అభివృద్ధి సాధించేందుకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంతో పాటు గోపన్‌పల్లి, పుట్టపల్లి, రాజోలిలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో కొత్తకోట పంచాయతీని కొత్తగా కొత్తకోట మండలంగా మార్చుకున్నామని, అలాగే గోపన్‌పల్లికి రెండు వైపుల బీటీ రోడ్లను వేసుకున్నామని, రాజోలికి బీటీ రోడ్డు, పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ వచ్చాకా ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని గ్రామాలను అందంగా మార్చుకున్నామని ఇంకా మిగిలిన సమస్యలను తీర్చడానికి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. రైతును రాజు చేసే పథకాలను కేసీఆర్ అమలు చేస్తున్నారని వాటిని కొనసాగించడానికి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. జిల్లాకు సాగు నీటిని అందించే పాలమూరు-రంగారెడ్డి పనులు సాగకుండ కాంగ్రెస్ వాళ్లు కేసులు వేశారని తెలిపారు. అలాంటి వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్ రాకుండా చేయాలన్నారు. ప్రచారంలో నాయకులు ప్రదీప్‌కుమార్‌గౌడ్, జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీ కిష్టన్న, మాజీ ఎంపీపీ గోపాల్, జట్టి నర్సింహారెడ్డి, వెంకటేష్, కరణం రాజు, ఆంజనేయులు, కొండారెడ్డి, శివరాజు, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, రామకృష్ణ, రాంరెడ్డి, ఎల్లగౌడ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గోపన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కోడ్ ఉల్లంఘనపై నివేదిక

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం స్థానిక స్టేడియం మైదానంలో బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్‌గౌడ్ ప్రచారం నిర్వహించడం కోడ్ ఉల్లంఘన అని అసెంబ్లీ వ్యయ పరిశీలకుడు కుందన్ యాదవ్ ప్రకటనలో తెలిపారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన అని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చిన తర్వాత ఈ విషయంపై తదుపరి చర్యల కోసం విచారణ చేసి నివేదిక సమర్పించాలని మహబూబ్‌నగర్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారిని ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

అభ్యర్థుల ముమ్మర ప్రచారం

సామాన్యుడి సంక్షేమమే ధ్యేయం

హన్వాడ: సామాన్య ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పాలన అందించనుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని వెంకటమ్మకుంటతండా, కొత్తపేట, గుడ్డిమల్కాపూర్, రాంనాయక్‌తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఓబెదుల్లా కొత్వాల్, మధుసూదన్‌రెడ్డి, ఎస్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చని పార్టీకి ఓటు అడిగే హక్కులేదు

భూత్పూర్: బీఆర్ఎస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా ఓటు అడిగే హక్కులేదని దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసుదన్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని ఎల్కిచర్ల, భట్టుపల్లి, పాత మొల్గర, కప్పేటలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, శంకర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగులకు, రైతులకు న్యాయం చేసేది కాంగ్రెస్సే..

మహమ్మదాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి సతీమణి ఉమారామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని ధర్మాపూర్, సంగాయపల్లి, బాపనికుంట, బొమ్మికుంటలో తిరిగారు. కార్యక్రమంలో నారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, శాంతిబాయి, రాధారెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సత్వర అభివృద్ధి..

గండీడ్: గ్రామాల్లో సత్వర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి కూతురు మేఘనారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొండాపూర్, మన్సూర్‌పల్లి, మన్సూర్‌పల్లి తండాలో వారు ప్రచారం నిర్వహించారు.

బీజేపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

కోయిల్‌కొండ: బీజేపీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం లభిస్తుందని నారాయణపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రతంగ్‌పాండురెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దమాయపల్లి, గార్లపహాడ్, అభంగపట్నంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, రాములుగౌడ్, వెంకట్రామిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

గండీడ్: నిధులు కేంద్రానివి అయితే అభివృద్ధి మాత్రం తాము చేశామని చెప్పుకుంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యహరిస్తుందని బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ అన్నారు. గురువారం మండలంలోని రుసుంపల్లి, చిన్నవార్వాల్, పెద్దవార్వాల్, సాలార్‌నగర్, వెన్నాచేడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పరిగి అన్ని రకాలుగా వెనకబడి పోయిందన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు



మోతీఘనపూర్‌లో మాట్లాడుతున్న అనిరుధ్‌రెడ్డి

బాలానగర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, నిరుపేదలందరికీ రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం మండలంలోని మోతీఘణాపూర్, గంగధారిపల్లి, మేడిగడ్డతండా, కుంటలోపుతండా, సూరారం, ఉడిత్యాల, వీరన్నపల్లిలో గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మోతీఘణాపూర్ నుంచి సూరారం రోడ్డును డబుల్ రోడ్డు చేయిస్తానని, రామేశ్వరం రోడ్డును డబుల్ రోడ్డు చేయిస్తానని, ప్రతి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయానికి సొంత డబ్బులతో గుడి నిర్మాణాలు పూర్తి చేస్తానని, చదువుకునే కళాశాల యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇప్పిస్తానని, విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నియోజకవర్గం నుండి 3 సార్లు గెలిచినా ఏమీ అభివృద్ధి చేయలేదన్నారు. సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందే మా నియోజకర్గంలో ఎలాంటి సమస్యలు లేవని చెప్పారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు పేదలందరికీ రెండు పడకల ఇళ్లు వచ్చాయా? దళితులకు 3 ఎకరాల భూమి ఇచ్చారా? ఇవ్వకపోగా ఉన్నవి పట్టా భూములను లాక్కునేందుకు ప్రయత్నించారన్నారు. నిరుద్యోగ భృతి ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇలా ఏ సమస్యలు లేవని చెబితే ఇప్పుడు ప్రజల సమస్యలు ఎవరు తీరుస్తారని, ఎమ్మెల్యే తీరుస్తాడా అని ప్రశ్నించారు.

రాజాపూర్: రంగారెడ్డిగూడ సర్పంచ్ శశికళారెడ్డి గురువారం మండలంలోని రంగారెడ్డిగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు



గుండ్లపొట్లపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎర్రశేఖర్ తదితరులు

రాజాపూర్: 50ఏళ్లు పాలించిన కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తారని, 24 గంటల కరెంట్ కావాలంటే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటెయ్యాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి, బీబీనగర్, ఈద్గాన్‌పల్లి, మల్లేపల్లిలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గుండ్లపొట్లపల్లిలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఉద్యమాలు పోరాటాలతో సాధించుకున్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఏగ్రామంలో చూసినా అభివృద్ధి కళ్లకు కనిపిస్తుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు కావాలంటే అది బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. పక్కనే ఉదండాపూర్ ప్రాజెక్టును పూర్తి చేసుకుంటే మన పాలమూరు జిల్లా సశ్యశ్యామలంగా మారుతుందని, అది పూర్తికావాలంటే బీఆర్ఎస్‌కు మనం అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బచ్చిరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అభిమన్యూరెడ్డి, మల్లేష్‌గౌడ్, శ్రీశైలంయాదవ్, ఆనంద్‌గౌడ్, సత్యయ్య, రవిశంకర్ పాల్గొన్నారు.

అధికారం కోసమే గ్యారంటీ పథకాలు

నవాబుపేట: కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారం కోసం గ్యారంటీ పథకాలు తీసుకువచ్చి ప్రజలను మోసం చేస్తుందని బీఆర్ఎస్ జడ్చర్ల అభ్యర్థి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కోట్ల రాజేష్ బీఆర్ఎస్‌లో చేరారు. వారు ఆయనకు కండువావేసి ఆహ్వానించారు.

విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు

అడ్డాకుల: మూసాపేట మండలం పోల్కంపల్లి జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి రజనీకాంత్‌రెడ్డి పదో తరగతి విద్యార్థులకు సాయం చేశారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 29 మంది విద్యార్థుల పరీక్ష ఫీజును ఆయన చెల్లించారు. ఇందుకు సంబంధించిన డబ్బును గురువారం పాఠశాలలో హెచ్ఎం నాగయ్యకు అందజేశారు. ఏటా పదో తరగతి విద్యార్థుల ఫీజును చెల్లిస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆయనను అభినందించారు.



ఒక్క హామీని అమలు చేయలేదు

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): అశేష త్యాగాలు చేసి సాధించిన రాష్ట్రంలో బంగారు తెలంగాణ ముసుగులో ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఈ సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ అన్నారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సకల సంపద కలిగిన రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చి తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా మాటల గారడితో అరచేతిలో వైకుంఠం చూపిస్తూ నిత్యం ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సురేష్, డీ.రాము శంకర్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో గ్యారంటీ పథకాలు అమలు

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం ఉందని, 75 సీట్లతో అధికారంలోకి రానున్నామని ఏఐసీసీ కార్యదర్శి, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ సలీం అహ్మద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నట్లు తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో గ్యారంటీ పథకాలను అమలుచేసినట్లు గుర్తుచేశారు. గ్యారంటీ పథకాలు అమలుకావడం లేదంటూ అబద్ధాపు ప్రచారం చేస్తున్నారని, కర్ణాటక వస్తే చూపిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 12 సీట్లను గెలుస్తున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాల కోసం గెలిపించాలి



కోయిల్‌కొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



ఆశన్‌పల్లిలో రోడ్‌షోకు హాజరైన జనం

కోయిల్‌కొండ: నియెజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్‌ను గెలిపించాలని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని శేరివెంకటాపూర్‌లో ఏర్పాటు చేసిన మండల కుర్వయాదవ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కుర్వయాదవులకు గతంలో ఏ ప్రభుత్వం సాయం చేయలేదని, రాష్ట్రం ఏర్పాటుతో సీఎం కేసీఆర్ నిరుపేద లబ్ధిదారులకు రెండు విడతలుగా గొర్రెలను పంపిణీ చేసి ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే రూ.400 సిలిండర్, ఎకరానికి రూ.16వేలు రైతుబంధు, రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రూ.5లక్షల ప్రమాద బీమా ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, విద్యాసాగర్, మల్లయ్య, భీంరెడ్డి, కృష్ణయ్య, నాగయ్య, మొగులయ్య, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌ను పంచాయతీగా మారుస్తా

దామరగిద్ద: ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీపూర్, ఆశన్‌పల్లి, వత్తుగుండ్ల తండా, సాయంత్రం చాకలోన్‌పల్లి, యల్సన్‌పల్లి, గట్‌రెడ్డిపల్లిలో రోడ్‌షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతు గెలిచిన వెంటనే లక్ష్మీపూర్ గ్రామాన్ని పంచాయతీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ముస్తాపేట్ నుంచి చాకలోన్‌పల్లి, యత్సన్‌పల్లి, గట్‌రెడ్డిపల్లి వరకు రోడ్డు వేశామని గుర్తు చేశారు. అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం ద్వారా సాయం అందిందన్నారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆశన్న, ఎంపీపీ నర్సప్ప, ఈదప్ప, భీమయ్యగౌడ్, అశోక్, వెంకట్‌రెడ్డి, భీంరెడ్డి, శరణప్ప, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతను గెలిపించుకుందాం

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించిన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆశన్న, బస్వరాజ్, నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రం, కాన్‌కుర్తి, కంసాన్‌పల్లి, మొగుల్‌మడ్క, విఠలాపూర్, మద్దెల్‌బీడ్, వత్తుగుండ్ల గ్రామాల్లో నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలను ప్రజలకు వివరించారు.

బీఆర్ఎస్ మేలును మరువకండి

మరికల్: ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మేలు మరువరాదని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి తరపున ఆయన రాకొండ, పూసల్‌పహాడ్, తీలేర్, పల్లెగడ్డ, మాధవరంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం అమలుకు సాధ్యం కాని పథకల పేర్లను చెబుతూ ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు. మూడోసారి ప్రభుత్వం అధికారంలోకి పెండింగ్‌లో ఉన్న పథకలను ప్రజల శ్రేయస్సు కోసం అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మల్లేష్, కృష్ణారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు, సంపత్, హన్మిరెడ్డి పాల్గొన్నారు.